క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక


వి. ధనుంజయ్య

చౌటుప్పల్ : బీజేపీ మున్సిపల్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులుగా వనం ధనుంజయ్య, కడారి అయిలయ్య, ఉపాధ్యక్షులుగా పోలోజు శ్రీనివాస్‌చారి(శ్రీరాం), గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, గట్టు మొగులయ్య, గోశిక నీరజ, నల్ల శివప్రసాద్, కార్యదర్శులుగా పాలెం అశోక్, ఉప్పాగుల శ్రీశైలం, వెల్లంకి రవి, గుర్రం శ్రీనివాస్, మైలారం మల్లేషం, గోశిక భాస్కర్, కోశాధికారిగా ఊదరి రంగయ్య, సభ్యులుగా కొండూరు దుర్గయ్య, బత్తుల రాజశేఖర్, చెన్నగోని శివప్రసాద్, తోకల సాయి, చిలువేరు శివ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, ఆలె చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మణికంఠ గౌడ్



భువనగిరి రూరల్ : భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన బూర్గు మణికంఠ గౌడ్‌ను నియమిస్తూ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ , బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

కనులపండువగా లక్ష దీపోత్సవం

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక గ్రామంలో శుక్రవారం రేణుకాచార్య జయంతోత్సవంలో భాగంగా లక్షదీపోత్సవం, చండీకాంబ సమేత సోమేశ్వర స్వామి కల్యాణోత్సవం, రథోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలోని శ్రీ వటవృక్ష లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో శుక్రవారం ఆలయ వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలను నిర్వహించినారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఆలయంలో సీసీ కెమెరాల ఏర్పాటు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నియో స్పోర్ట్స్ క్లబ్ యజమాని పోచం నారాయణ శుక్రవారం రూ.25 వేల విలువ గల సీసీ కెమెరాలను ఆలయంలో ఏర్పాటు చేయించారు. రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఆలయ పవిత్రతను కాపాడేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు.

ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో కుమ్మర సంఘం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం శాలివాహన చక్రవర్తి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంజయ్య, చంద్రయ్య, భిక్షపతి, బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు


హుండీ లెక్కింపులో పాల్గొన్న అధికారులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో దేవానాయక్ మర్రి దేవాలయ హుండీలను శుక్రవారం లెక్కించారు. ఏడు నెలలకు గాను రూ. 1,34,476 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ దేవాదాయ పరిశీలకులు బి. సుమతి, ఆర్‌ఐ విజయసింహారెడ్డి, సర్వేయర్ దేవా, ఉపేష్, పూజారి బీమానాయక్, బాలక్రిష్ణ, అమర్‌సింగ్, వీరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

30న మత్స్యగిరి ఆలయ హుండీ..

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీలను ఈ నెల 30న లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బెల్టు షాపులపై దాడులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో పలు బెల్టు దుకాణాలపై పోలీసులు దాడులు చేశారు. రంగ చంద్ర శేఖర్ కిరాణ దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 5వేల విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ దొమ్మేటి నాగరాజు శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిరుపయోగంగా వాటర్ ట్యాంక్


నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్

గుండాల : మండలంలోని నూనెగూడెం గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్మించిన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారింది. గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో ఎస్‌ఆర్‌డీడబ్ల్యూపీ నిధులతో కృష్ణా జలాల కోసం ఈ వాటర్ ట్యాంక్ నిర్మించారు. అయితే ఈ ట్యాంకులోకి నీటిని నింపకపోవడంతో ప్రస్తుతం ఈ వాటర్ నిరుపయోగంగా మారింది. వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇప్పికైనా సంబంధిత అధికారులు వాటర్ ట్యాంక్‌లో తాగు నీటిని నింపి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

అడుగులు తడబడితే అంతే..

రామన్నపేట : మండల కేంద్రంలో సుభాష్ రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల ఎదుట డ్రైయినేజీ నిర్మాణం కోసం సుమారు పది ఫీట్ల వెడల్పు, ఐదు ఫీట్ల లోతుతో కాల్వను తవ్వారు. దీంతో దుకాణాల్లోకి వెళ్లేందుకు దుకాణాదారులు చెక్కలతో తయారు చేసిన తడకలతో తాత్కాలిక దారిని ఏర్పాటు చేసుకున్నారు. తడకల మీదుగానే వృద్ధులు, పిల్లలు, మహిళలు దుకాణాల్లోకి రాకపోకలు సాగిస్తున్నారు. అయితే దుకాణాల ఎదుట ఏర్పాటు చేసిన తడకలు విరిగినా.. అడుగులు తడబడిన కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. సంబంధిత కాంట్రాక్టర్ డ్రైయినేజీ పనులను వేగంగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


రామన్నపేట : దుకాణాలకు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన కర్రల తడక

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఆత్మకూరు(ఎం): పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని రాఘవాపురంలో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆకు కూరలు, పండ్లు, చిరుధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. అనంతరం వరల్డ్ వాటర్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని మహామ్మాయికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు, పప్పులు, ఆకుకూరలలో ఉండే ప్రోటీన్, విటమిన్లపై అవగాహన కల్పించారు. అనంతరం సామూహిక సీమాంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పారిజాత, బి. శోభ, వసంత, జంగమ్మ, శివరాణి, ఉమారాణి, భాగ్య, సువర్ణ, పావని, మణెమ్మ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : చిన్నారులకు అన్నప్రాసన చేయిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ

సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం అవసరం

బొమ్మలరామారం : సంపూర్ణ ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కరుణ అన్నారు. మండలంలోని సోలిపేట్ గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పకోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిరు ధాన్యాలు, రక్త హీనత నివారణపై అవగాహన కల్పించారు. చిరు ధాన్యాలలో పుష్కలమైన పోషకాలు ఉంటాయని బాలింతలు, రక్త హీనత గల మహిళలు చిరుధాన్యాలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో మహిళలు పోషకలోపం లేకుండా ఉండొద్దని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు మమత, స్వప్న, వరమ్మ,సాధన, సునీత, మహేశ్వరి, శాంతి, బాలమణి, అనిత, స్వరూప, ఉమారాణి పలువురు అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెల్వర్తి అంగన్‌వాడీ కేంద్రంలో..

వలిగొండ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణిశ్రీ అన్నారు. మండలంలోని వెల్వర్తిలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. బాలింతలకు, గర్భిణులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. తల్లులందరూ పోషక విలువగల ఆహారాన్ని తీసుకోవాలని వాటితోనే పుట్టే బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నీలమ్మ, రమాదేవి,సంధ్యారాణి ,అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ 6వ వార్డు బాహదూర్‌పేట, మంతపురి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి, అంగన్‌వాడీ టీచర్లు అన్నపూర్ణ, కొరుటూరి బాలమణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.


బొమ్మలరామారం : మహిళలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సూపర్‌వైజర్ కరుణ


వలిగొండ: వెల్వర్తిలో ప్రతిజ్ఞ చేస్తున్న గర్భిణులు, బాలింతలు

కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి


పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్‌బ్యాంకు డైరెక్టర్ ఎల్లస్వామి, నాయకులు దేవిగారి ధనుంజయ్య, భాస్కర్, మీసాల శ్రీనివాస్, కె. నరేందర్, ఇస్తారి, చంద్రయ్య, రాంచంద్రం, రాజయ్య, మల్లయ్య, బాలయ్య, రమేశ్, లక్ష్మణ్, కొండమడుగు నర్సింహ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధానకార్యదర్శి బందారు ప్రకాశ్‌రెడ్డి, కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు నార్లకంటి రాంరెడ్డి, ఇటమోని మహేశ్, కోర్‌కమిటీ సభ్యుడు సప్పిడి చంద్రశేఖర్‌రెడ్డి, ఇటమోని నరేందర్, సన్న నర్సింహ, మునుకుంట్ల లక్ష్మణ్, శ్రీకాంత్, శేఖర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, గోదాసు శ్రీశైలం వినోద్‌రెడ్డి, చంద్రయ్య, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

చౌటుప్పల్ : ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ల మురళి అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో ఎన్నో ఏళ్లుగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణ వేడుకలను సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న ఉప్పల కృష్ణ-కుసుమ, అశోక్‌కుమార్-పద్మ దంపతులను శుక్రవారం మున్సిపల్ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, సందగళ్ల విజయసతీష్‌గౌడ్‌ల అధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో దాచేపల్లి ప్రకాష్, బడుగు మాణిక్యం, లక్ష్మయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పెద్ది సుధాకర్ శర్మ, గోశిక స్వామి, వీసం చంద్రారెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొబ్బిళ్ల శ్రీరాములు, వెంకటేశం, పోలోజు శ్రీలత, శ్రీనివాస్‌చారి, గుర్రం వెంకటేశం, కాంసెట్టి చంద్రశేఖర్, తూర్పాటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


ఉప్పల కృష్ణకుసుమ దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


రాజాపేట : సమావేశంలో మాట్లాడుతున్న దాచపల్లి రాజు

రాజాపేట : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు దాచపల్లి రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషిచేయాలన్నారు. సమావేశంలో నాయకులు కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరి లక్ష్మణ్, భూక్యా శ్రీనునాయక్, గవ్వల సిద్దేశ్వర్, మేకల రమేష్, దాచపల్లి శ్రీను, గాండ్ల నర్సింగరావు, బూర్గు రాణి, శేఖర్‌రెడ్డి, వినోద్, రామకృష్ణ, నగేష్, రాజు, శివ, గణేష్, పెంట నాగరాజు, కోయ మధు, రామచంద్రం, నవీన్, నరేష్ పాల్గొన్నారు.

బూర నర్సయ్యగౌడ్ గెలుపునకు కృషి చేయాలి

బొమ్మలరామారం : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ గెలుపునకు కృషి చేయాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీర గణేష్ కోరారు.మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, సంతోష్ రెడ్డి, పరిధ మహేష్, వినోద్, పరమేష్, సంతోష్,మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

భువనగిరి రూరల్ : మండలంలోని చందుపట్ల అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ జల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ దంతూరి భాగ్యమ్మ మాట్లాడుతూ జలమే జీవనాధారంగా జీవించే ప్రపంచ జనావళి మంచి నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో లీకేజీ పైపులను, కులాయిలను మరమ్మతులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లులు సంతోష, మౌనిక, సరిత, శ్వేత, అండాలు, కిష్టయ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో..

గుండాల : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రపంచ జల దినోత్సవవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిని పొదుపుగా వాడతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత, మరుగుదొడ్లను నిర్మించుకోవాలని, అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మోత్కూరు సీడీపీవో జ్యోత్స్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాకుపాషాబేగం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకన్న, అంగన్‌వాడి టీచర్లు మౌనిక తదితరులు పాల్గొన్నారు.


భువనగిరిరూరల్ : నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ టీచర్

బ్లిస్ సంస్థ ఆధ్వర్యంలో..

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ప్రపంచ జల దినోత్సవాన్ని శుక్రవారం బ్లిస్ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లిస్ స్వచ్ఛంద సంస్థ ఫుడ్ సెక్యూరిటీ ప్రాజెక్టు మేనేజర్ జెట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ నీటిని పొదుపుగా వాడుకున్నట్లయితే రాబోయే రోజుల్లో నీటి యుద్ధాలు చేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ వర్కర్ ఎర్ర జాషువా తదితరులు పాల్గొన్నారు.


గుండాల : నీటి పొదుపుపై ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని అరూర్ గ్రామానికి చెందిన చిలుకమర్రి శ్రీనివాసచారికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.34 వేల చెక్కును శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంత రెడ్డి, బుర్ర నర్సింహ, సురేష్, సుంకిశాల పరమేష్, బండారు నర్సింహారెడ్డి, కొడితల కరుణాకర్, దామెర అంజయ్య, బత్తిని వెంకటేష్, కేదారి నరేష్, రెబ్బాసు నరేష్, పులగల స్వామి, జావీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న నాయకులు

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి


దశాబ్ది వనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

భువనగిరి రూరల్ : తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ ఎం.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెంచికల్‌పహడ్, రాంచంద్రాపురం గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతివనాలు, తెలంగాణ దశాబ్ది సంపద వనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. మొక్కలు చనిపోకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు చిన్నం నర్సింహ, శశికిరణ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను స్పందింపజేయడం దారుణం

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు బ్యాంకు ఖాతాలను స్పందింపజేయడం దారుణమని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రాహుల్‌గాంధీ చేస్తున్నటు వంటి న్యాయ యాత్రతో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నరేంద్రమోదీ, అమిత్‌షా నాయకత్వంలో కాంగ్రెస్ ఖాతా లను స్తంభింపజేశారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

గుండాల : పెరక కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పెరక కుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు ఊట్ల రవి, ఊట్ల భిక్షం, బండారు వెంకటేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి


గేదెకు టీకా వేస్తున్న పశువైద్య సిబ్బంది

ఆలేరురూరల్ : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం అన్నారు. మండలంలోని మంతపురి గ్రామంలో శుక్రవారం గాలి కుంట వ్యాధి నివారణ చర్యలపై పాడిరైతులకు అవగాహన కల్పించారు. పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో 253 గేదలకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వెటర్నరి అధికారి డాక్టర్ చైతన్య, నవీన్‌రెడ్డి, రమ, స్వామి, శ్రావణ్, సుధాకర్, గోపి, ఆంజనేయులు, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితా లక్ష్మీనర్సింహా రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 24 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్న ఆలయ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, సభ్యులు బుర్ర యాదయ్య, ఉయ్యాల అంజయ్య, బొల్లెపల్లి సీతయ్య, బీసు యాదగిరి, మొరిగాల రాజయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, రంగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ కవిత

ఉపాధ్యాయుడికి పరామర్శ

రాజాపేట : మండలంలోని పుట్టగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్నాడు. శుక్రవారం పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సంపతి సుబ్బరాజు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ముప్పారపు శ్రీనివాస్‌రెడ్డి, బత్తిని పరమేష్, పీఈటీ బీ రామ్‌మోహన్ పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా : ఎమ్మెల్యే

నాంపల్లి : మారుమూల ప్రాంతంలో ఉన్న రెండో యాదగిరిగుట్టగా పేరుగాంచిన చలిదోన లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని టీపీ గౌరారం గ్రామంలో శుక్రవారం శ్రీ చలిదోన లక్ష్మీనర్సింహస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఈ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హోమం, రథోత్సవంలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఎండోమెంట్ ఈఓ జయరామయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, పూల వెంకటయ్య, ఎరెడ్ల రఘుపతిరెడ్డి, రాజు, కృష్ణారెడ్డి, కొమ్ము భిక్షం, చిలుకూరి భిక్షం, నేతల్ల కొండల్, దండిగా నర్సింహ, భక్తులు పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ఖబరస్తాన్‌కు దారి చూపాలని వినతి

మర్రిగూడ: మండల కేంద్రంలోని ముస్లింలు ఖబరస్తాన్‌కు వెళ్లే దారి కబ్జాకు గురైందని, ఆ బాటను స్వాధీనం చేసి దారి చూపాలని శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని స్థానిక ముస్లింలు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే.. ఆర్డీఓ, తహసీల్దార్ స్థలాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తారని ముస్లింలకు హామీ ఇచ్చారు. అనంతరం మర్రిగూడ తహసీల్దార్ బక్క శ్రీనివాసులుకు ముస్లింలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాస చంద్రశేఖర్, యాకుబ్‌అలీ, ఖదీర్, సలీం, జబ్బార్, రజాక్ పాల్గొన్నారు.

గిరి కుటుంబానికి అండగా ఉంటా

మర్రిగూడ మండలంలోని సరంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకుడు సింగం గిరియాదవ్ కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పటాన్‌చెరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గిరియాదవ్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం గిరి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, వెన్నమనేని రవీందర్‌రావు, మేతరి యాదయ్య, ఏర్పుల శ్రీశైలం, మాస చంద్రశేఖర్, బీమానాయక్, వెంకటంపేట బాలయ్య, బేత వెంకటేష్‌యాదవ్ ఉన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

చండూరు(గట్టుప్పల్): గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామంలో శుక్రవారం మహాలక్ష్మి నారాయణుల జాతర నిర్వహించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం


రక్తదానం చేస్తున్న యువకులు

మోత్కూరు : రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయమని రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి మెట్టు మంగేష్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి మోటార్స్ షోరూం సహకారంతో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 35 మంది దాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి మోటార్స్ యజమాని, రెడ్‌క్రాస్ సొసైటీ మండల శాఖ చైర్మన్ ఒ.సత్యనాథ్, జిల్లా డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మండల డైరెక్టర్లు చేపూరి అనిల్, ప్రవీణ్‌కుమార్, బుస్సా రవి, సభ్యులు చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యం శర్మ, మచ్చేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ

మర్రిగూడ : త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మర్రిగూడ, నాంపల్లి మండలాలకు చెందిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో పర్యవేక్షించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎలాంటి అవరోధాలకు తావు లేకుండా చూసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ కెమెరా ద్వారా రికార్డ్ చేస్తున్నట్లు స్క్వాడ్ సభ్యుడు యశ్వంత్ తెలిపారు.